519) నాట

ప|| వెడలె వెడలె నదె వీధులవీధుల । తొడికి దైత్యులను దుంచగను ||

చ|| కోటిసూర్యు లోకకూటువ గూడుక । చాటున మెరసేటిచక్రము ।
గాటపువేవేలు కాలరుద్రు లటు । నీటున దొలకేటినిబిడచక్రము ||

చ|| ప్రళయకాలముల బడబాగ్నులొలుకు- । చలమరిప్రతాపచక్రము ।
కలకలరవముల కాలభైరవులు । కలసి మెలంగేటిగండచక్రము ||

చ|| యమసహస్రములసంత మేకమై । సమరముగెలిచేటిచక్రము ।
అమరుచు శ్రీవేంకటాధిపుకరమున । దెమలకయుండేటిదివ్యచక్రము ||